Civil Services (Main)
Examination- 2025

SLPM-C-TLG

# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (Compulsory)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **300** |
| *Time Allowed : **Three** Hours* | *Maximum Marks : **300*** |

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

**ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :**

అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు / విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటించక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)** unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

**Q1.** **కింది ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానం రాయండి. 600 పదాలకు మించకుండా రాయండి :** ***100***

(a) భారతీయ సంప్రదాయ విజ్ఞానం - ప్రస్తావికత

(b) ప్రపంచ యుద్ధచ్ఛాయలు - భయాందోళనల తీవ్రత

(c) డిజిటల్ చెల్లింపుల ప్రయోజనాలు

(d) క్రీడారంగంలో ఎదుగుతున్న భారతీయ మహిళలు

**Q2.** **కింది పేరాలను చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానం రాయండి :** ***12×5=60***

జీవవైవిధ్యం అంటే ప్రపంచంలోని జీవజాతుల జీవన విధానం లోని వైవిధ్యం అంటే వాటి జన్యు విధాన వైవిధ్యం జీవావరణవ్యవస్థలోని వైవిధ్యం ఇందులో భాగమౌతాయి. నేడు ఈ జీవ వైవిధ్యం వల్ల సమాజం పెను ప్రమాదంలో పడింది. ఉష్ణమండల అడవుల్లోనివసించే జీవజాతులు సుమమారుగా 5-10 శాతం తగ్గి పోతున్నాయనీ, ఇదే వ్యవస్థ కొనసాగితే మరోపాతిక సంవత్సరాలకి జీవసంపద అదృశ్యమయ్యే అవస్థ ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

అంతరించే ఈ ప్రమాదం ఉష్ణమండల అడవులకే పరిమితం కాదు. విదేశీ జాతుల ప్రవేశం వల్ల సహజనీటి వనరుల ఆవాసాలు గతితప్పుతున్నాయి. గతకొన్నివేల సంవత్సరాలలో జీవవైవిధ్య ప్రభావానికి లోనై జీవజాతుల విలుప్తాలకు నిదర్శనంగా నిలిచిన సముద్రంలోని దీవుల స్థితి భూమికి భయాందోళనలు కలిగిస్తున్నాయి.

జీవజాతులు అంతరించిపోవటం, జన్యువైవిధ్యం, ఆవాసాలమార్పు, పర్యావరణ వ్యవస్థ లోని మార్పులు, నేటి తరానికీ, భవిష్యత్ తరానికీ అపారనష్టాన్ని సూచిస్తుంది. మనవైన జీవజాతుల్ని పోగొట్టుకాని అర్థంపర్థంలేని ఆహారంలోనూ, మందులలోను, పరిశ్రమల ఉత్పత్తుల వాడకంలోను మానవాళి తమదైన సామర్థ్యపు విలువల్ని కోల్పోతున్నది. జీవవైవిధ్య కారణంగా శిథిల మవుతున్న భూభాగం, జలాశయాల లవణీకరణ, స్థానికవాతావరణంలోని మార్పులు, ఎడారీకరణల వల్ల ఉత్పాదకశక్తిని కోల్పోవడం జరుగుతుంది.

జీవసంబంధ వనరుల విలువలను నిర్ణయించటానికి మూడుపరిష్కార మార్గాలున్నాయని చెపుతున్నారు. వినియోగం; ఉపయోగ మూల్యాంకనంలో వంటచెరకు పశువులమేత, జంతుమాంసం వంటి వనరుల విలువను, మార్కెట్టులో

సంబంధంలేకుండా నేరుగా వినియోగించుకునేలా చేయడం. ఉత్పాదకత; ఉపయోగ మూల్యాంకనంలో వాణిజ్యపంటలుగా కలప, చేపలు, తేనె మాంసం, ఔషధమొక్కల ఉత్పత్తి విలువలను అంచనాకట్టాలి. వినియోగేతర ఉపయోగాల మూల్యాంకనలో వాటర్ షెడ్ ల పరిరక్షణ, కిరణజన్య సంయోగ క్రియ, వాతావరణ నియంత్రణ, భూ సంరక్షణజరిగినపుడు కొన్ని జీవజంతుల్ని పరిరక్షించు కొన్నామన్న తృప్తి మిగులుతుంది.

వ్యాపారాభివృద్ధితో అనుసంధానించబడి జాతీయ ఆదాయ వృద్ధిపై ప్రభావం చూపే ఉపయోగవిలువను పెంచే అటవీ సంరక్షణ, మత్స్యా పరిశ్రమ కారులను విధాన నిర్ణేతలు తరచుగా అభినందిస్తుంటారు.

(a) జీవవైవిధ్యం అంటే ఏమిటి ? 12

(b) అంతరించే ప్రమాదం అంచే ఏమిటి ? 12

(c) జీవజాతుల అంతరింపు, జన్యువైవిధ్యం వల్ల వాటిల్లే ముప్పు ఏమిటి ? 12

(d) వినియోగేతర ఉపయోగ మూల్యాంకనం అంటే ఏమిటి ? 12

(e) విధాన నిర్ణేతలు ఏ మూల్యాంకణాల్ని ఎక్కువగా అభినందిస్తారు ? ఎందుకు ? 12

**Q3. కింది వచనాన్ని చదివి మీ సొంతమాటలలో అర్థవంతంగా 1/3 వంతు పదాలలోకి కుదించి రాయండి. శీర్షిక అవసరము లేదు.** **60**

ఆనందం అంటే ఏమిటో మనం తెలుసుకోవాలంటే దానిని మనం వెతకాల్సింది ఊహాప్రపంచంలో కాదు నిజజీవితంలో సంపూర్ణ జీవితాన్ని అనుభవిస్తు సంపదలతో జీవిస్తున్న మనిషి సంతోషంగా ఉన్నాడా ? లేడాఅని గమనిస్తే వాడునిర్మించుకున్న జీవన యానంలో తాను ప్రణాళికాబద్ధంగా వేసుకున్న జీవన రాగంలో కొడుకునిచదివించుకోవటం, ఇంటి ఆవరణలో పూల మొక్కలు పెంచుకోవడం గొప్ప అనుకుంటాడు అతను ఆనందాన్ని ఒక ప్రత్యేక అంశంగా వెదకడంలేదు. 24 గంటలూ జీవించే క్రమంలో చాలా సంతోషంగా ఉన్నానని భ్రమస్తుంటాడు. ఏ ఒక్కరూ తమంత తాము గిరిగీసుకున్న పనులతో సంతోషంగా ఉండలేరు. తమతక్షణావ సరాలు తీరడమే ఆనంద మని సంతృప్తిచెందుతుంటారు.

ఎవరు కూడా సామాజిక సంబంధాలతో సంతోషంగా ఉండడం లేదు. తనకుకావలసిన అవసరాలను తక్షణం తీర్చుకునేందుకే పరుగులుతీస్తుంటారు.

ఆనందాన్ని కనుక్కోవడం అంటే మనల్ని విడి మనం దాన్ని వెతకాలి. మీరు మీకోసం మాత్రామేజివిస్తే మీస్వంత అభిప్రాయాలూ అభీష్టాలు పునరావృత్తమై విసుగుచెందే ప్రమాదం ఉంది. మానవానందం వైపు చూపు మళ్లించిదానితో మిమ్మల్ని సమతుల్యం చేసుకోవాలి.

తనలోని అహాన్ని విడి ఇతరుల కోసం సేవా దృక్పథాన్ని అలవరచుకోనేంత వరకు జీవించడంలోని అంతరార్థాన్ని అర్థం చేసుకోలేరు. నిన్ను నీవు పొగుడుకుంటూ నీ అభిమతమే గొప్పదనుకుంటూ జీవిస్తుంటేనీ మనఃస్థితిని వేరుగా అంచనాకట్టాలి. నా వ్యక్తిగత లక్ష్యాలను సాధించికుంటూ సంతోషంగా ఉండే అవకాశాలను వదులు కుంటున్నానా అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవాలి అలాకాకుండా సంతోషంగా ఉండటానికి ఇష్టపడుతుంటే మీలోని అహాన్ని కొంత వదులుకోవాలి.

మహత్తరమైన ఆనందాన్ని గొప్పదైన మంచిని కోరుకునేవారికి జీవిత తత్త్వం ఉంటుంది. అది నిర్మాణాత్మకమైన పరోపకారతత్త్వం నిజానికి సంతోషంగా ఉన్న వ్యక్తి సదా పోరాటవాది. తన ఆశావాదంలో పరోపకారం మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత అసామాన్యమైనధైర్యం నిష్పాక్షిక దృక్పథం కలిగి ఉంటారు. ఈ వర్గంలోకి వచ్చే స్త్రీ-పురుష జీవితాలు శక్తి సంపన్నంగా ఉంటాయి. ముందుతరాల వారివలె వాస్తవాలను ఎదుర్కొనే వారుగా, ఇబ్బందులను అధిగమించేవారుగను, నిశ్చింతగాను ఉంటారు. జ్ఞానాన్ని దయను మిళితంచేసి అభిరుచులకు హాస్యాన్ని జోడిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరు పూర్ణపురుషులు. మంచి జీవితానికి చురుకైన పనితత్వం తగినదాతృత్వం కోరుతుంది. ఇదే సంతోష ప్రద జీవనము. మనుషులై సంతోషముగ ఉండుటకు ఏకైక మార్గము.

సంతోష తత్త్వమును చేతి వ్రేళ్లతో కొలవ వచ్చును. సంతోషము లోపల నుండి వచ్చు సరళ, స్వచ్ఛ అంతరాత్మయే. వారికి కులమత వర్గాలతో పనిలేదు. నైతిక సూత్రాలపై ఆధారపడిన లోకోపకారతత్వం కన్నా మించిన ఆనంద సూత్రం మరోటిలేదు స్వార్థం దాని శత్రువు మరోకరిని సంతోషపెట్టడం అంటే ముందుగా తననుతాను సంతోషంగా ఉంచుకోవడం ఇది నిశ్శబ్దంగా ఉంటుంది సమూహాలలో

సాధ్యం కానిది ఏకాంతంగా ప్రశాంతంగా ఉన్న క్షణాలలో చాలా సులభంగా సాధ్యమయ్యేది ఇది నిజానికి డబ్బుకు దీనికి సంబంధం లేదు.

ఎవరూ తనకుతాను సహేతుకంగా సంతృప్త చెందక పోతే సంతోషంగా ఉండలేరు కాబట్టి ప్రశాంతత కోసం అన్వేషణ చేసే స్వీయ పరీక్ష తప్పనిసరిగా ప్రారంభం కావాలి. దీని కోసం చేయవలసిన అధ్యయనం ఎక్కువ. చేసింది చాలాతక్కువ సమయమూ తక్కువే ఉంది. ఈ శోధన స్వీయ విశ్లేషణపై ఆధారపడిచేయాలి. ఈ లక్షణాలు గల వారెవరైనా వైయక్తి కంగా తమ అభివృద్ధిలోతాము సంతృప్తులవుతారు. కాబట్టి ఆనందం కోసం ఒక కార్యక్రమాన్ని రూపొందించుకుంటే అందులో జీవన విధానం చాలా నిరాడంబరంగా ఉండాలి. విలాస వంతమైన జీవనం కాకుండా లక్షణమైన జీవనంగాను, ప్రత్యేక జీవన రీతికాకుండా సంస్కార వంత జీవన రీతిలో ఉండాలి అర్హులుగా ఉండటానికి, కష్టపడి అధ్యయనం చేయటానికి, నిశ్శబ్దంగా ఆలోచించటానికి, సున్నితంగా మాట్లాడడానికి, స్పష్టంగా వ్యవహరించటానికి సంసిద్ధంగా ఉండాలి. హృదయంలో పక్షుల కుహుకుహూ రవాలలోను నక్షత్రాల దర్శనంలోను, పిల్లల కేరింతలలోను, ఋషుల ప్రవచనంలోను ప్రశాంతతను గమనించాలి. ఆనందాన్ని వెతుక్కునే వ్యక్తి దేని లోను అంటకోగకుండా అన్నింటిని సంతోషంగా స్వీకరిస్తూ తొందరపాటు తనం లేకుండా ధైర్యంతో కార్యచరణ కొనసాగిస్తూ ఆధ్యాత్మకతను అలవరచుకుని సాధారణ జీవన ప్రస్థానంలో ఎదగాలి గుర్తుంచుకోవలసిన అంశం ఏమంటే వీటికోసం ఏ ప్రభుత్వమూ ఏమిచేయదు మీకోసంమీరే స్వయంగా చేసుకోవాలి.

*(397 పదాలు)*

**Q4. ఈ క్రింది తెలుగు వచనాన్ని ఆంగ్లంలోకి అనువదించండి :** ***20***

ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం మానవాళికి పెను ముప్పుగా మారింది అమెరికా, ఇండియా, ఇజ్రాయల్ వంటి దేశాలు ఉగ్రవాదం బారి నుండి బయట పడటానికి సతమతమౌతున్నాయి. అయినప్పటికీ ఉగ్రవాదుల ఉచ్చునిరంతరం బిగుసుకుంటూనే ఉంది. వార్తా పత్రికల్లోని మొదటి పెజీలలో పెద్దపెద్ద అక్షరాలతో

ఉగ్రవాదుల దుశ్చర్యలను అప్పుడప్పుడు ప్రచురిస్తూనే ఉన్నాయి. ఇలాంటి భయానక వార్తలతోటే దినచర్య ప్రారంభిస్తున్నాం ఎంతమంది అయామకులు వీరి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం బలైపోతున్నారో ఎవరికి తెలుసు !

స్వాతంత్ర్యానంతరం కొన్ని విదేశీ శక్తుల ప్రభావాలకు లోబడి భారతదేశంలో ఉగ్రవాదబీజాలు వెద జల్లబడ్డాయి ఇప్పుడు అవి దేశమంతటు వ్యాపించాటా. పరిస్థితితులు చాలా దారుణంగామారాయి. కాశ్మీరాన్ని ఉగ్రవాదం కబళిస్తున్నది. ఈ ప్రాంతలోని స్థానికులు శరణార్థుల వలె బిక్కుబిక్కుమంటూ నివసిస్తున్నారు ప్రతిరోజు ఏమి జరుగుతుందోనన్న భయం నీడలో రోజులు గడుపుతున్నారు. కాశ్మీరంలోని చాలా భాగం, అస్సాం, బెంగాల్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలు కూడా ఉగ్రవాదుల పడగనీడలో ఉన్నాయి ఈ రాష్ట్రాలలోనూ శాంతభద్రతల పరిరక్షణ ఒక సవాలుగా మారింది. దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించ టానికై రక్షణశాఖ సైనిక దళాలు ముమ్మరంగా కృషిచేస్తున్నాయి. ప్రభుత్వం అనేక విధాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజల సహకారాన్ని ఆశిస్తుంది. ఈ విషయంలో సాధారణ ప్రజల సహకారం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ తమి వ్యక్తిగత కుల, మత, ప్రాంత భావనలు విడిచి భారతీయులుగా మెలిగినపుడు ఉగ్రవాద సమస్యను శాశ్వతంగా తుదముట్టించగలం. ఉగ్రవాదం అమాన వీయమైనది. ఒక మనిసికి మరోమనిషి హాని తలపెట్టడం తగదు. ప్రపంచ వ్యాప్తంగా శాంతి సామరస్యాలను నెలకొల్పటానికి ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టడానికి ప్రతి ఒక్కరూ కలసికట్టుగా వ్యవస్థీకృతంగా సంఘటితమై సహకరించు కోవాలి. అపుడేదేశమైనా సమాజమైనా పురోగతి సాధిస్తుంది.

**Q5.** ఈ కింది ఆంగ్లవచనాన్ని తెలుసులోకి అనువదించండి : *20*

Healthy children are an essential component of an effective education system. Good health reduces absenteeism and dropouts and increases scholastic performance. An effective school health programme is one of the most cost-effective approaches in improving community health. School health activities contribute to healthy lifestyles, thus leading to a healthy future generation. School children also communicate the health-related information gained in schools to their families and neighbourhood, contributing to improved family and community health. The functions of school health services include detection and treatment of defects, creation and maintenance of hygienic environment in and around the school, provision of school meals, and improvement of nutritional status of children. This may be further enlarged to include health check-ups and immunisation campaigns.

**Q6.** (a) **కింది జాతీయాలను సొంత వాక్యాలలో ప్రయోగించండి :** *2×5=10*

(i) మేకపోతుగాంభీర్యం *2*

(ii) కడుపు తరుక్కు పోవు *2*

(iii) నూకలు చెల్లు *2*

(iv) తామరతంపర *2*

(v) ఇంగువ కట్టిన గుడ్డ *2*

(b) కింది పదాలకు పర్యాయ పదాన్ని రాయండి : 2×5=10

(i) అందెలు 2

(ii) కత్తి 2

(iii) స్నేహితుడు 2

(iv) పోరు 2

(v) సముద్రము 2

(c) కింది పదాలకున్న వ్యతిరేకార్థక పదాలను రాయండి : 2×5=10

(i) సుముహూర్తం 2

(ii) చెప్పాను 2

(iii) స్వతంత్రత 2

(iv) ప్రాచ్యత 2

(v) లక్ష్యం 2

(d) కింది పదాలలోని అక్షర దోషాల్ని సరిచేయండి : 2×5=10

(i) గృహస్తుడు 2

(ii) భీభచ్చం 2

(iii) శంకర జాతి 2

(iv) నిస్చేష్టుడు 2

(v) సనేసం 2